## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.పి.నవీన్ రావు

## రిట్ పిటిషన్ నెంబర్లు.23981 మరియు 23987/2018

**ఉమ్మడి ఉత్తర్వు:**

ప్రాజ్ఞులైన పిటిషనరు న్యాయవాదిని మరియు ప్రాజ్ఞులు ప్రభుత్వ న్యాయవాదుల వాదనలు వినినాము, మరియు వారి అంగీకారముతో, స్వీకరణ స్థాయిలోనే రిట్ పిటిషన్లు పరిష్కారమునకు స్వీకరించబడినవి.

2. డబ్ల్యు.పి.నెంబరు.23981/2018లోని పిటిషనరు జూనియర్ అసిస్టెంటుగా పనిచేయుచున్నాడు.డబ్ల్యు.పి.నెంబరు.23987/2018లో పిటిషనరు రామ గుండం నగరపాలక సంస్థలో కమిషనరుగా పని చేయుచున్నాడు.ఈ రెండు రిట్ పిటిషన్లలోను మున్సిపల్ అడ్మినిస్ట్రేషను మరియు అర్బన్ డెవలప్ మెంట్ డిపార్టుమెంటు జారీ చేసిన తేది.30-04-2018 జి.ఓ.ఆర్.టి.నెంబరు.310, ఆరోపణల పత్రమును పిటిషనర్లు సవాలు చేయుచున్నారు.

3. ప్రాజ్ఞులైన న్యాయవాది ప్రకారము, క్రమ శిక్షణా చర్యలు ప్రారంభించుటలో తీవ్ర జాప్యమున్నది.ప్రస్తుత క్రమశిక్షణా చర్యలుకు దారి తీసిన సంఘటన, ఏప్రిల్ 2013న జరిగినట్లు ఆరోపించబడినది. క్రమశిక్షణా చర్యలు చేపట్టుటకు, ఐదు సంవత్సరముల కన్నా ఎక్కువ ఎందుకు పట్టినదో, సంతృప్తికరమైన వివరణ లేదు. ఈ ఆధారముపై క్రమశిక్షణా చర్యలు రద్దు చేయబడుటకు

అర్థమైనది.డబ్ల్యు.పి.నెంబరు.23981/2018లోని పిటిషనరు యొక్క న్యాయవాది ప్రకారము, పిటిషనరుకు ఏ సంబంధము లేదని, మరియు పిటిషనరు ఏ విధంగా ప్రమేయము ఉందనే దానిపై ,ఆరోపణ పత్రము మౌనంగా ఉన్నదిప్రాజ్ఞులైన న్యాయవాది ప్రకారం, ఓ.ఎ.నెం.3304/2012 దాఖలు చేసిన ముగ్గురు వ్యక్తుల క్రమబద్ధీకరణను, పిటిషనరు సిఫార్సు చేయలేదు. పూర్తిగా ఆలోచన లేకుండా మరియు యాంత్రికంగా ఈ క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు, ఇది తెలియచేయును.డబ్ల్యు.పి.నెంబరు.23987/2018లో, క్రమబద్ధీకరణ పరిశీలనను, పిటిషనరు ఉన్నతాధికారులకు మాత్రమే సిఫార్సు చేసెననియు, మరియు క్రమబద్ధీకరణ అనుమతించవచ్చునాఅను విషయము ప్రభుత్వము పరిశీలించ యుండుననియు ఆమె తదుపరిగా పేర్కొనెను; కేవలం, ప్రతిపాదనలు పంపుటకు, పిటిషనర్ కు ఎటువంటి ఉద్దేశ్యం ఉండదు.ప్రాజ్ఞులైన న్యాయవాది ప్రకారము, పిటిషనరుపై ప్రస్తుత క్రమశిక్షణా చర్య వేధించుటకు, అవమానించుటకు మరియు, డబ్ల్యు.పి.నెంబరు.23987/2018లో స్పెషల్ గ్రేడ్ మునిసిపల్ కమిషనరుగా పిటిషనరుకు పదోన్నతి దక్కకుండా చేయుటకు ప్రారంభించబడినది.

4. *దీనికి విరుద్ధముగా,* ప్రాజ్ఞులైన ప్రభుత్వ న్యాయవాది ప్రకారం, పిటిషనర్లు ముగ్గురు ఎన్.ఎం.ఆర్.ల యొక్క క్రమబద్ధీకరణ విషయములో తప్పుడు విధానము కారణముగా, ముగ్గురు అధికారులు ఎపి ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ చే కోర్టు ధిక్కారములోనికి నెట్టిబడినారు మరియు పిటిషనర్లు మరియొక అధికారి, రికార్డులు

పరిశీలించకుండా,ప్రతిపాదనలను పూర్తి చేసినారు.అందువలన క్రమశిక్షణా చర్యలు సక్రమంగానే తీసుకోబడినవని, ఆయన పేర్కొనెను.ఆరోపణల పత్రమునకు విరుద్ధముగా రిట్ పిటిషన్లు నిర్వహింపబడలేవని ఆయన ఇంకా తెలియచేసెను.

5. ఈ రిట్ పిటిషన్లలో, పరిశీలన కోసం రెండు సమస్యలు తలెత్తినాయి:1) ఆరోపణ పత్రమునకు విరుద్ధముగా రిట్ పిటిషన్ నిర్వహింపబడునా? మరియు

2) జాప్యము కారణముపై క్రమశిక్షణా చర్యలను రద్దు చేయవల్సి యుండునా?

6.కె. శామ్యూల్ **జాన్ మరియు కమిషనర్ ఆఫ్ లేబర్1కేసులో, ఈ**[1] రెండు అంశములపై న్యాయ సమీక్ష యొక్క విచారణ పరిధిని ఈ కోర్టు పున: పరిశీలించినది.

7. తొలి అంశముపై, ముందస్తు నిర్ణయాల సమీక్షలో ఈ కోర్టు క్రింది విధముగా పరిశీలించినది:

> "**10. పైన పేర్కొనబడిన** తీర్పుల నుండి ఉహింప తగిన సిద్ధాంతము, విశదీకరించునది ఏమనగా, షోకాజు నోటీసు/చార్జీమెమో; షోకాజ్ నోటీసు జారీ/చార్జీ మెమోలకు విరుద్ధముగా, సాధారణంగా రిట్ నిర్వహింపబడదు, ఉద్యోగి యొక్క హక్కులకు భంగము / విరుద్ధముగా ప్రభావితము చేయజాలదు;వ్యతిరేక ఉత్తర్వుగా పరిగణింపబడదుఅంశములతో వ్యవహరించుటకు గడువుకు ముందు

---

[1] 2017(4) ALD 436

చర్యగా ఉండును; షోకాజ్ నోటీసు / చార్జి మెమో దశలో, అధికార పరిధి లేని/అర్హతలేని వ్యక్తిచే జారీ చేయబడినప్పుడు మాత్రమే, న్యాయ సమీక్షాధికార వినియోగములో ఈ కోర్టు జోక్యము చేసుకొనవచ్చును."

8. **క్రమశిక్షణా** చర్యలు, తీసుకొనుటకు ప్రభుత్వమునకు అధికారము లేదనునది, ఈ రెండు రిట్ పిటిషన్లలో, పిటిషనర్లు యొక్క కేసు కాదు. వారు ఎటువంటి దుష్ప్రవర్తనతో వ్యవహరించలేదని పిటిషనర్లు కోరదల్చినప్పటికీ, శాఖాపరమైన చర్యలలో వివరణ పరిశీలించుట మరియు ఫిర్యాదును పరీక్షించుట, క్రమశిక్షణాధికారికి చెందును.అందువలన డబ్ల్యు.పి.నెంబరు. 23987/2018లో పిటిషనరు పదోన్నతి తిరస్కారము మరియు క్రమశిక్షణా చర్యలు నిరంకుశ విధానములో చేపట్టినట్లు, చెప్పజాలము.

9.కె. శామ్యూల్ జాన్ లో రెండవ అంశమును **ఈ కోర్టు** క్రింది విధముగా పరిశీలించినది :

"14. క్రమశిక్షణా చర్యలు చేపట్టుట/ముగించుటలో అపరిమిత జాప్యము, సర్వీసు సంబంధిత కేసులలో వివాదములో ఒక అతి పెద్ద అంశము మరియు ఉద్యోగులకు ఆపాదించరాని, క్రమశిక్షణా చర్యలతో ముగింపు, వారి పదోన్నతికి అర్హత లేకుండా చేయబడుచున్నది. చిన్నపాటి దుష్ప్రవర్తన విషయములో, శాఖాపరమైన చర్యలు మూడు నెలల లోపు ,తీవ్ర దుష్ప్రవర్తన విషయములో ఆరు నెలల లోపుగా ముగించవలెనను, ప్రభుత్వ విధానముపై ఉద్యోగులు నమ్మకం ఉంచు చున్నారు,,జనరల్ అడ్మినిస్ట్రేషన్ (సర్వీసెస్–సి) డిపార్టుమెంటు,

తేది. 01-11-2008 జి.ఓ.ఎం.ఎస్.నెంబరు.679 ద్వారా ప్రభుత్వ విధానము ప్రకటించబడినది; క్రమశిక్షణా చర్యలు పూర్తి చేయుటకు కాల పరిమితి నిర్ధేశించబడినప్పుడు, మరియు ఉద్యోగి ఏ ప్రకారము గాను పూర్తి చేయుటలో జాప్యమునకు భాద్యుడు కానప్పుడు,

క్రమశిక్షణా చర్యలను పెండింగ్ పెట్టుటలో ఎటువంటి సమర్ధనీయత లేదు మరియు ఈ ఒక్క ఆధారము పై వాటిని రద్దు చేయవల్సి యుండునని, ఉద్యోగులు వాదించుచున్నారు.

........

23. **ఆంధ్రప్రదేశ్** ప్రభుత్వము **మరియు వి.అప్పల స్వామి కేసు లో,చర్యలు** చేపట్టుటలోను మరియు ముగించుటలోను కేవలం జాప్యత ఆధారముగా హైకోర్టు ఆరోపణల పత్రమును రద్దు చేసినది. కేవలము, చర్యలు ముగించుటలో జాప్యత ఆధారముపై, క్రమశిక్షణా చర్యలను రద్దు చేయరాదని సుప్రీం కోర్టు పరిశీలించినది మరియు హైకోర్టు తీర్పును తొలగించినది.

**24.సుప్రీం** కోర్టు ఈ క్రింది విధముగా నిర్ణయించినది :

> 12. నేరస్థుడు – అధికారి పై శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలకు సంబంధించి వాటి ముగింపులో జాప్యతపై ప్రశ్నకు, మా యొక్క అభిప్రాయములో, దాని కొరకు ఎటువంటి ఖచ్చితమైన నియమము ఏర్పరచజాలము. ప్రతి ఒక్క కేసును అందలి వాస్తవములపై నిర్ణయించవల్సి యుండును జాప్యత ఆధారముపై కొనసాగింపును రద్దు చేయమని సూచించే నియమములు :
>
> *(1)* (i) ఉద్యోగి యొక్క తప్పిదములను, యజమాని జాప్యత కారణముగా క్షమించునప్పుడు;
>
> *(2)* (ii) ఎక్కడ, జాప్యత వలన ఉద్యోగికి వివక్ష కలుగ చేయునో.

**25. సెక్రటరీ, ఫారెస్ట్ డిపార్టుమెంటు మరియు** అబ్దుల్ రసూల్ చౌదరిలో, క్రమశిక్షణా చర్యలు ముగించుటలో జాప్యత, నేరముపై చర్యలకు ప్రమాదకారి కాదని, సుప్రీం కోర్టు పరిశీలించినది. ఒక కేసు యొక్క వాస్తవములు పరిస్థితులపై ఇది ఆధారపడియుండును.క్రమశిక్షణాదర్యాప్తు

చర్యలతో, కొనసాగుటకు యజమానిని అనుమతించక పోవుటకు, యజమాని సంజాషీ లేని సుదీర్ఘ జాప్యతలలో ఒక సందర్భమై యుండవచ్చును. అదే సమయంలో, జాప్యం సంతృప్తికరంగా వివరించబడితే, విచారణను కొనసాగించడానికి అనుమతించాలి (పేరా 16).

26. **ఛైర్మన్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా మరియు**
మాసిలమాణి కేసులో, ఉద్యోగిచే ఇంటి నిర్మాణములో అక్రమాలు మరియు ఉల్లంఘనలు ఉన్నట్లు ఆరోపించబడినాడు, మరియు వాస్తవములు వెల్లడించకుండా ఇంటి నిర్మాణమునకు ఋణము తీసుకొనినాడు.

06-01-1998న చార్జిషీట్ చేయబడినది; ఉద్యోగి తన సమాధానము దాఖలు చెసెను; సమాధానమునకు తృప్తి చెందక, శాఖాపరమైన విచారణకు ఉత్తర్వు ఇవ్వబడినది.విచారణ నివేదిక ఆధారముగా, ఉద్యోగి మూలవేతనముపై కోతను విధించుచూ ఉద్యోగిపై జరిమానా వేయబడినది.అప్పీలు మరియు విజ్ఞప్తి తిరస్కరించబడినవి.శిక్ష విధింపు ఉత్తర్వును సవాలు చేస్తూ ఉద్యోగి రిట్ వేసెను సహజ న్యాయసూత్రములు మరియు శాసనపరమైన నిబంధనల ఉల్లంఘనలో సాక్షులను పరీక్షించినట్లు గుర్తించుతూ రిట్ అనుకూలముగా పరిష్కరించబడినది; సాక్ష్యులను ప్రతి పరీక్షించుటకు చాలినంత అవకాశము ఉద్యోగికి ఇవ్వలేదు; విచారణాధికారి మరియు క్రమ శిక్షణా అధికారుల యొక్క పద్ధతి క్రమములో ఉల్లంఘనలు గమనించుటలో అప్పీలు అధికారులు విఫలమైనారు. విచారణాధికారి నమోదు చేసిన ప్రకటనలుతో అప్పీలు అధికారి ఏకీభవించినంత మాత్రాన మరియు సమంజసమైన తర్కము లేకుండా, న్యాయపరమైన ఆలోచనతో అప్పీలు ప్రాధికారి వినియోగించినట్లు చెప్పజాలము. కార్పొరేషన్ దాఖలు చేసిన అప్పీలు కొట్టివేయబడినది.అందువలన నష్టపడి, ఎల్.ఐ.సి. తరపున సుప్రీం కోర్టులో అప్పీలు వేయబడినది.

28. ప్రేమ్ నాథ్ బాలి (పైన పేర్కొన్న)లో,06-02-1990లో ఉద్యోగి సస్పెన్షన్ లో పెట్టబడినారు, మరియు 18-07-1990 నాటి చార్జి మెమో అందచేయబడినాడు. క్రమశిక్షణా చర్యలు 9 సంవత్సరముల కన్నా ఎక్కువ కొనసాగినవి.27-10-1999 మరియు 28-10-1999 తేదీల ఉత్తర్వుల ద్వారా నిర్బంధ పదవీ విరమణ శిక్ష విధించబడినది మరియు ఇంతకు ముందు చెల్లించబడియున్న భత్యము కన్నా ఎటువంటి హెచ్చు మొత్తమునకు ఉద్యోగికి అర్హత లేనట్లు నిర్ణయించబడినది.అప్పీలులో,క్రమశిక్షణా అధికారుల ఉత్తర్వులు ధృవీకరించబడినవి.ఈ ఉత్తర్వులకు వ్యతిరేకంగా సవాలును హైకోర్టు తిరస్కరించబడినది. క్రమశిక్షణా చర్యల ముగింపులో అసంజసమైన

జాప్యత కారణముగా, ఉద్యోగి పొరపాటు లేనప్పటికీ, ధీర్ఘకాలము సస్పెన్షనులో ఉంచబడినాడనియు, కేవలము జీవన భృతిపై మాత్రము బ్రతుకుట వలన,ఉద్యోగి మరియు అతని కుటుంబము చాలా బాధలు పడినారనియు, సుప్రీం కోర్టు గుర్తించినది. క్రమశిక్షణా చర్యలను మరియు శిక్ష విధించుటను సుప్రీం కోర్టు సమర్ధించినది.కానీ, క్రమశిక్షణా చర్యల ముగింపులో తీవ్ర జాప్యమున్నదను వాస్తవము విషయమును గుర్తించుచూ, కేసులోని విచిత్ర వాస్తవములలో,ఉద్యోగి పెన్షన్ నిర్ణయించుటలో, 9 సంవత్సరముల 26 రోజుల సస్పెన్షన్ కాలమును లెక్కింపవలెనని సుప్రీం కోర్టు ఆదేశించినది. "

10. సి.ఎ.నెంబరు.882/2015లో ప్రతివాదులకు 12-10-2015లో ఇచ్చినట్లుగా, చార్జి మెమోను చదువుట వలన తెలియును.సమన్లు అందుకున్న తరువాత, విషయము పరిశీలించబడియుండవచ్చును మరియు, 1987 మార్చిలో ఎన్.ఎం.ఆర్.లుగా, ఓ.ఎ.నెంబరు.3304/2012, దరఖాస్తుదారులను పనిలో పెట్టుకొనుటలో పిటిషనర్లు తప్పు మదింపు చేసినట్లు కనుగొనియుండి, మరియు కట్ ఆఫ్ తేది నాటికి వారు 6 సంవత్సరములు మరియు 8 నెలలు పూర్తి చేసినట్లు, క్రమశిక్షణా చర్యలు ఉద్దేశించబడినవి. అందువలన, అంశము ఎక్కువగా పరీక్షించబడినది చివరకు ఈ రిట్ పిటిషన్లో సవాలు చేయబడిన చార్జి మెమో అందచేయుటకు దారి తీసినది.ఒక విషయము కనుగొన్న వెంటనే మరుక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకొనవలేననుది, ఆశించరాదు. అంతిమ నిర్ణయమునకు ముందు, విషయము ప్రభుత్వ వ్యవహారములో అనేక స్థాయిలలో పరిశీలించ వల్సియుండును. గతంలోని అనేక తీర్పులలో సుప్రీం కోర్టు ప్రకటించినట్లు, అందుబాటులో ఉన్న వాస్తవములలో ప్రతి ఒక్క కేసును పరిశీలించవల్సియుండును.ఈ కేసు యొక్క వాస్తవములలో, క్రమశిక్షణా చర్యలు

చేపట్టుటలో అసాధారణ జాప్యత ఉన్నదని పేర్కొనలేము.క్రమశిక్షణా చర్యలు తీసుకొనుటలో జాప్యము వలన, వారికి నష్టము జరిగినట్లు పిటిషనర్లు వాదించలేదు.ప్రాథమికంగా, ముగ్గురు ఎన్.ఎం.ఆర్. కార్మికుల క్రమబద్ధీకరణ హక్కును కోరుటకు సంబంధించు రికార్డు విషయముపై ఆధార పడినది. క్రమశిక్షణా చర్యలు తీసుకొనుటలో జాప్యము కారణముగా, ఉద్యోగుల యొక్క తప్పిదములను, ప్రభుత్వము మన్నించినదని భావించరాదు.పిటిషనర్ల పైన ఆరోపణలు స్వభావ రీత్యా అల్పమైనవని చెప్ప జాలము. అందువలన, వి. అప్పలస్వామి కేసులో సుప్రీం కోర్టు విధించిన పరిమితులు, ప్రస్తుత కేసులను అన్వయించలేము.

11. డబ్ల్యు.పి.నెంబరు.23987/2018లో పెండింగ్ లో ఉన్న క్రమ శిక్షణా చర్యలు ఆధారముగా, తన పదోన్నతిని లక్ష్య పెట్టలేదేమోనని, పిటిషనరు వాదించకోరెను.రిట్ పిటిషన్ ను బలపర్చుటకు దాఖలు చేసిన ప్రమాణ పత్రములో బలంగా పేర్కొన్న అంశముల నుండి, తను మొదటి సారి పదోన్నతి కొరకు పరిశీలనలో ఉన్నట్లు కన్పించుచున్నది.పరిగణలోనికి వచ్చుటకు సమీపంలో ఉన్న కారణముపై మరియు కేవలం క్రమశిక్షణా చర్యలు పెండింగులో ఉన్న కారణముపై పిటిషనరు పదోన్నతి కొరకు ఉపేక్షింప బడునేమో అను అనుమానము పై క్రమ శిక్షణా చర్యలు రద్దు చేయబడ జాలవు.ఏ అధికారిపైనా ఏ దురుద్ధేశమును ఆపాదించబడువు అనునది గుర్తించవల్సిన అగత్యమున్నది.

12. అందువలన, రిట్ పిటిషన్ విఫలమైనది మరియు ఆ ప్రకారంగా కొట్టివేయబడినది. ఏమైనప్పటికీ, క్రమశిక్షణా చర్యలలో ఇమిడియున్న అంశములు మరియు కె.శామ్యూల్ జాన్ లో ఈ కోర్టు పరిగణనలోనికి తీసుకున్న మరియు గత తీర్పులలో సుప్రీం కోర్టు నిశ్చయపర్చిన సిద్ధాంతమును పరిగణించుచూ, క్రమ శిక్షణా చర్యలలో అన్నింటిని పూర్తిగా పరిశీలించుచూ, **క్రమ శిక్షణా** చర్యలను నియమిత కాలపరిమితిలో మరియు ఈ ఉత్తర్వు ప్రతి అందిన నాలుగు నెలల లోపున, పూర్తి చేయవలెనని ప్రతివాదులు ఆదేశించబడినారు.త్వరితగతిన, క్రమశిక్షణా చర్యలు ముగించుటకు, పిటిషనర్లు సహకరించవల్సిందిగా ఆదేశించబడినారు.ఖర్చుల గూర్చి ఉత్తర్వులు లేవు.పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ముగించబడినవి.

**న్యాయమూర్తి పి. నవీన్ రావు**

తేదీ: 19.07.2018